ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–2 18, డిసెంబరు, 2014

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం శుక్రవారం (19.12.2014) ఉదయం 11.30 లకు సచివాలయంలో జరుగుతుంది.

---------------------------------------------------------------

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 18, డిసెంబరు, 2014

నిజామాబాద్ జిల్లాలోని మూడు క్రీడా మైదానాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3.45 కోట్లు మంజూరు చేసింది. సంబంధిత ఫైలుపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గురువారం సంతకం చేశారు. నిజామాబాద్ స్టేడియానికి రూ. 95 లక్షలు, ఆర్మూర్ మినీ స్టేడియానికి రూ. 1.5 కోట్లు, బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూరు మినీ స్టేడియానికి రూ. 1 కోటి కేటాయించారు.

---------------------------------------------------------------

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–4 18, డిసెంబరు, 2014

అంధుల క్రికెట్‌లో రాణిస్తున్న తెలంగాణ క్రీడాకారుడు గుంజ మదును అన్ని రకాలుగా ఆదుకుంటామని ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు హామినిచ్చారు. నల్గోండ జిల్లా పెద్ద అడిచెర్ల పల్లి మండలం మల్లాపురానికి చెందిన మధు ఇటీవల దక్షిణాఫ్రికాలో జరిగిన అంధుల క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. కప్‌ను కూడా భారత్

గెలుచుకుంది. ఈ విజయంలో పాలుపంచుకున్న మధు గురువారం ముఖ్యమంత్రిని సెక్రటేరియట్‌లో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మధున అభినందించారు. ప్రభుత్వం తరపున మధును అన్ని రకాలుగా ప్రొత్సాహిస్తామని ముఖ్యమంత్రి హామినిచ్చారు.

-----------------------------------------------------

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 18, డిసెంబరు, 2014

కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని, డిమాండ్లు నెరవేరుస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హామినిచ్చారు. కులదీప్ సహాని నాయకత్వంలోని ఎంఎస్‌ఒల సంఘం ప్రతినిధులు గురువారం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించారు. సెటప్ బాక్సులను తప్పనిసరి చేస్తూ వచ్చిన నిబంధనలు తమకు నష్టదాయకంగా ఉన్నాయని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అనువైన మార్గాన్ని అన్వేషించాల్సిందిగా ముఖ్యమంత్రి అధికారులను కోరారు. తెలంగాణలో పోల్ టాక్స్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

-----------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం